REGD. NO. 40 A     విడిప్రతి 0-2-0     16-11-56 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 28 : మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 46

# శ్రీ గోపాలరెడ్డిగారు మంత్రివర్గంలో చేరేసమస్య

## 18తేది హైదరాబాద్‌లో తేలుతుందట

****************

### గోపాలరెడ్డిగారితోబాటు వారి వర్గంనుండి మరొకరినిమాత్రం తీసుకుంటారా?

## గోపాలరెడ్డి, చంద్రమౌళిగార్లుంటారా?

సంజీవరెడ్డిగారి మంత్రివర్గంలో గోపాలరెడ్డిగారు చేరేవిషయం కలకత్తాలో ఏ నిర్ణయమూ జరగలేదని తెలుస్తున్నది.

కలకత్తాలో గోపాలరెడ్డి – సంజీవిరెడ్డి గార్లమధ్య సంప్రతింపులు జరిగినవట. ఢేబర్ ప్రభృతులతోగూడ గోపాలరెడ్డిగారు మాట్లాడినారట. కాని, హైకమాండు సంజీవరెడ్డిగారికి ఆంతరంగికంగా ఏమిసలహా యిచ్చిందో ఏమోగాని, పైకిమాత్రం వారుగా ఏ ఆదేశమూ యివ్వనట్లే కనబడుతున్నది.

సంజీవరెడ్డిగారు హైకమాండునూ యిరకాటంలో పెట్టారు. ఢేబర్ ప్రభృత అగ్రనాయకులకు పరిధమంలో మంత్రివర్గసంఖ్య తొమ్మిదికంటే ఏ పరిస్థితుల్లోను మించగూడదనే అభిప్రాయమున్నది. తర్వాత ఎదుటివర్గం

> **ఆంధ్రభావతరంగాలు**
>
> మా రాజకీయ పరిశీలకుడు.

వారికి అవకాశం కల్పించే వీలుంటుందనే వుద్దేశ్యముతోనే హైకమాండు యీ సూచనను చేసింది. తమ యీ ఆదేశాన్ని సంజీవరెడ్డిగారికి తెలియజేశారటగూడా. కాని సంజీవరెడ్డిగారు మాత్రం, వారి అభిప్రాయాన్ని త్రోసిపుచ్చి 12 మందిని మంత్రులుగా ప్రకటించారు. చేసిన వాగ్దానాలు ఎక్కువగా వుండడం, ఒకవేళ ఎదుటివర్గంవారిని చేర్చుకోవలసివచ్చినా తక్కువ అవకాశం కల్గించేవీలు ఏర్పడుతుందోవచ్చునని వుద్దేశించడమే దీనికి కారణంగా వుంటుంది. అందువల్లనే యిప్పటికే ఎక్కువ సంఖ్యగావున్న మంత్రివర్గాన్ని, మరింత పెంచమని నిర్బంధించే అవకాశం హైకమాండుకు లేకపోయింది. కావుననే కలకత్తాలో, గోపాలరెడ్డిగారిని తీసుకోమని సలహాయివ్వడం తప్పితే, వారి వర్గంవారిని ఎంతమందిని తీసుకోమనేది సూచించినట్లు లేదు.

ఈ విషయంలో సలహా యివ్వడానికి హైకమాండుకు ఒక చిక్కు వున్నట్లున్నది. బొంబాయిలో పోటీచేసి ఓడిపోయిన హీరే మంత్రివర్గంలోకి తీసుకోబడలేదు. పార్లమెంటరీ బోర్డు సభ్యులైన మొరార్జీదేశాయి పలుకుబడే దీనికి కారణంగా వుంటుంది. అలాంటి సందర్భములో యిక్కడ మాత్రం ఎట్లా నిర్బంధించగలరు అనేదిప్రశ్న. అయితే బొంబాయికి, ఆంధ్రకు ఎంతో తేడా వున్నది. బొంబాయికి యెన్నుకోబడిన నాయకుడు, తన ప్రత్యర్థికంటే రెండువందల ఓట్లు అధికతేడాతో యెన్నుకోబడ్డాడు. ఇక్కడ గెల్చిన అభ్యర్థి ఓడినవారికంటే పదిమంది విశ్వాసాన్ని అధికంగా పొందివుండవచ్చు. అందువల్ల వీటి రెంటికి పోలికపెట్టడమే తగదు. యిక్కడ అన్నివర్గాల విశ్వాసము వుంటేగాని, ఆరునెలలైనా నెట్టుకపోవడం నాయకునికి సాధ్యపడదు.

**కాని, హైకమాండు, గోపాలరెడ్డిగారితోపాటు, వారి అభ్యర్థిగా మరొకరికి మంత్రిత్వమివ్వడం న్యాయంగా వుంటుందనే అభిప్రాయాన్ని కలిగివున్నదని, దానికి సంజీవరెడ్డిగారు గూడా సుముఖముగా వుండవచ్చునని రాజకీయ పరిశీలకు లంటున్నారు. కాని ఆ రెండవ వ్యక్తి గోపాలరెడ్డిగారు చెప్పినవారికి గాకుండా, వారివర్గంలో తమకు యిష్టమైనవారికివ్వాలనేది సంజీవరెడ్డిగారి వుద్దేశ్యమట.**

ఈ విషయం చర్చించుటకే గోపాలరెడ్డిగారిని సంజీవరెడ్డిగారు హైదరాబాదుకు 17 తేది రమ్మని ఆహ్వానించారని, వారు 17 తేదిగాకుండా, 18 తేది హైదరాబాదు పోతున్నారని, అక్కడ తుదిసారిగా యిది పరిష్కారమై పోతుందని, గోపాలరెడ్డిగారు మంత్రివర్గంలో చేరేది ఖాయమైతే, 20వ తేదిలోగానే ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగిపోతుందనిగూడా కలకత్తాకు పోయివచ్చినవారు చెప్తున్నారు. కేరళ గవర్నరుగా నియమితులైన బూర్గుల రామకృష్ణరావుగారు దీనికొరకుగా తన ప్రయాణాన్ని ఆపుకొనివున్నారట.

ఒకవేళ గోపాలరెడ్డిగారు చేరడం ఖాయమై, మరొకసభ్యుని మాత్రమే తీసుకొనే అవకాశముంటే, అది గోపాలరెడ్డిగారికి చిక్కుప్రశ్నగానే పరిణమించగలదు. గోపాలరెడ్డిగారు తీసుకొనే ఆ ఒక్కరు (నిర్ణయించుకొనే అవకాశం గోపాలరెడ్డిగారికి వదలితే) ఎవరుగావుంటారు? చంద్రమౌళిగారా? లచ్చన్నగారా? బహుశా చంద్రమౌళిగారే వుండవచ్చునేమో! అలాంటప్పుడు లచ్చన్న వర్గవారికి అసంతృప్తి కలుగదా? అదీగాక కసినం తెనాలినుకొనేవారు యిద్దరున్నా లేకుండా, గోపాలరెడ్డిగారికి బలముంటుందా? యివన్నీ ఆలోచించదగిన ప్రశ్నలు. వీటి సమాధానం రాబోయే కొద్దిరోజులలోనే తేలగలదు.

★



14 తేది 68వ జన్మదినం జేసుకున్నారు ప్రధాని నెహ్రూజీ. ఆనాడు కోట్లాది బాలబాలికలు ప్రజాసేవజేయుటకు వారు కలకాలం జీవించాలని దీవించారు.

కలకత్తాలో లచ్చన్న వగైరాలమీద సం

—కొరవ 12వ పేజీలో

> **చందాలెగ్గొట్టిన పెద్దలు**
>
> * * * *
>
> వంకిబోలు వెంకటసుబ్బారెడ్డిగారు
>
> వెల్లోపల్లి.
>
> రాపూరు పోస్టు.
>
> **చందా బాకి రూ. 14-7-0 లు**
>
> వీరు కాంగ్రెసు గోత్రీయులు కైలం సుప్పంగూడ తొక్కినవారు, ఇంతమాత్రం బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారంటే దురదృష్టం.
>
> రిస్ట్రీకార్డుకూడా బనాయిస్తేదంటే యెంతటి నాగరికతో తెలుసుకోండి.
>
> ఇంతటివారైనా చందాబాకి చెల్లించి సహాయపడెదరని ప్రార్థన.
>
> నెల్లూరు వెంకట్రామానాయుడు,
> పత్రికాధికారి.

వ్యవసాయ ఆర్థికవ్యవస్థ

# సహకారవిధానంలో పునర్వ్యవస్థీకరణ జరగాలి

## ఇది స్వేచ్ఛాపూర్వకంగా, స్వాతంత్ర్యప్రదంగా, అభ్యుదయకరంగా వుండాలి


### పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ రైతుమహాసభ వేదికనుండి ఆచార్యరంగా ఉద్ఘాటన

****************

గత మాసాంతమున పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ రైతుమహాసభలో ఆచార్య రంగాగారు వుపన్యసిస్తూ, మన వ్యవసాయ ఆర్థికవ్యవస్థ సహకార విధానంలో పునర్వ్యవస్థీకరింపబడాలని, యిది స్వేచ్ఛాపూర్వకంగా, స్వాతంత్ర్యాన్ని పెంపొందించేదిగా, అభ్యుదయకరంగా వుండాలని ఉద్ఘాటించారు. రష్యా సామ్రాజ్యవాదాన్నెదుర్కొంటున్న హంగరీ మున్నగు తూర్పు యూరప్ దేశాల రైతాంగానికి రంగాగారు జోహారులర్పించారు. ఈ మహాసభకు పోలెండు మాజీప్రధాని, అంతర్జాతీయ రైతు సమాఖ్య అధ్యక్షుడు శ్రీ స్టానిస్లా మికొలాజెకీ అధ్యక్షత వహించారు.

ఈనాడిక్కడ సమావేశమైన ఆగ్నేయ యూరోపా రైతుయోధులను, యిరవై కోట్ల భారతరైతాంగం తరఫున, యీ ప్రపంచ రైతాంగ వేదికనుండి నమస్కరిస్తున్నాను. హంగరీ పవిత్రభూమిలో సోవియట్ సామ్రా నిరసించలేకపోయిరి. ఐక్యరాజ్యసమితి, పరివ్యాప్తి చెందుతున్న సోవియట్ పెత్తనాన్ని పరిష్కరించలేకపోయింది. యుద్ధానంతర పరివ్యాప్త సోవియట్ సామ్రాజ్యం, జాతీయ కమ్యూనిస్టుపార్టీలనబడే దానిమిత్రులు, కపట సామ్రాజ్యశక్తులను, జాతీయ స్వాతంత్ర్యములను అణచివేయుటను విచారింప అవకాశం లేని, ఎదుర్కొనలేని నిర్వీర్యమైన నిర్మాణమును ఐక్యరాజ్య సమితి కలిగియుండడమే అందుకు కారణము.

సోవియట్ సామ్రాజ్యవాదం, ఒక దేశం



అణచకత్వంగాని మానవుని అమర వ్యక్తిత్వం కోసం పోరాడే యీ యోధులకు అస్మదాశ్వాసం తో జోహారులర్పిస్తున్నాను.

హంగరీ, పోలెండు తదితర ఆగ్నేయ యూరోపా కమ్యూనిస్టు ప్రభుత్వాలు, సోవియట్ సైనికదళాల మద్దతుతో ఎట్లా నిలిచివున్నవో, మారాడుట కవకాశంలేకుండా, హంగేరియన్ విప్లవయోధులు లోకానికి చాటారు. కమ్యూనిస్టు ప్రభుత్వాలు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలనే కమ్యూనిస్టుల అసత్యప్రచారాన్ని, సోవియట్ సామ్రాజ్యవాదంయొక్క నిజస్వరూపాన్ని, హంగేరీవిప్లవం వెల్లడిచేసింది. ప్రత్యక్షంగా కమ్యూనిస్టు సామ్రాజ్యతత్వం లేదనిగాని, సోవియట్ సైన్యాలసహాయంతో కమ్యూనిస్టులచే, ప్రజలచే ఎన్నుకోబడిన మంత్రివర్గాలు కూలద్రోయబడిన తర్వాత, ఆగ్నేయయూరోపా ప్రజలమీద రుద్దబడిన అవాంఛిత సోవియట్ పెత్తనాన్ని ఐక్యరాజ్యసమితి నిరసించలేకపోవడానికి, నటించడానికి స్వేచ్ఛాప్రపంచ రాజ్యాలకు ఇక ఏమాత్రం సాహసమూ చాలదు.

దాదాపు ఇరవైఏండ్ల తర్వాత ఇంకా యూరోపు మాలో చాలామంది, జాతీయవాదము, జాతీయ స్వాతంత్ర్యం, సమానత్వం కోసం దాని రాజకీయవాంఛ, అంతర్జాతీయ

# రష్యా సామ్రాజ్యవాదాన్నెదుర్కొంటున్న రైతులకు జోహార్లు

జ్యానికి వ్యతిరేకంగా, స్వేచ్ఛ, సాంఘిక న్యాయం, జాతీయస్వాతంత్ర్యంకోసం ప్రాణాలర్పించిన పదివేలమంది హంగరీ మృతవీరులకు, ప్రాచ్యఖండ రైతులతరఫున జోహారులర్పిస్తున్నారు.

తూర్పుదేశాల ప్రజలు ముఖ్యంగా ఆశియా, ఆఫ్రికా ఖండాల రైతులు, కొన్ని నెలలక్రితం పోజ్నాన్ పోల్సు, పోలిష్ రైతులు, శ్రామికులు, నేడు హంగేరీప్రజలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, స్వాతంత్ర్యేచ్ఛ చేవుత్తేజితులైరి. ఇరవయ్యో శతాబ్దంనుండి చిరకాలంగా జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో కాకలు తీరినవేము, ఆగ్నేయ యూరోపా దేశాలలో తర్వాత మరొకదేశాన్ని ఆక్రమిస్తూ, ఆ దేశాల ప్రజల ప్రజాతంత్ర వ్యవస్థలను అణచివేస్తుంటే, ప్రపంచంలోని బలవత్తర రాజ్యాలు వాటి రాజకీయవేత్తలు నిస్సహాయులుగా వీక్షించుచుండిరి. ఆసియా ఆఫ్రికా రాజ్యాలు ఇండోచైనా, మలయా, ట్యునీసియా, మొరాకో, అల్జీరియా దేశాల ఔదార్యులైన ప్రజలు, జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో ఘనవిజయాలు సాధించి కొందరు సంపూర్ణ స్వాతంత్ర్యమును పొందిరి. మరికొందరు స్వాతంత్ర్య పోరాటము చేయుచున్నారు. ప్రతి రాజ్యంలో కపట సిద్ధాంత నిర్మాణంతో పనిచేస్తున్న పంచమాంగ దళం కలిగివుంది

ఈ కొంగ్రొత్త శకానికి మన నమస్కృతులు. ప్రపంచం కని విని ఎరుగని అత్యంత బలోపేత అమానుష నిరంకుశత్వాన్ని ఎదిరించి వాదంవలె అభ్యుదయకరమైన బలవత్తరమైన ప్రపంచశక్తి అని, సాంఘిక న్యాయం, రాజ

—తరువ 10 వ పేజీలో

# ఇతరవర్గాలతో సహజీవనం

ప్రజాస్వామ్యం, సాంఘిక న్యాయం, జాతీయ స్వాతంత్ర్య ఆశయాలకోసం కృషిచేయువారి గొప్ప త్యాగాలలోని ఆవేశము, బాధలను చక్కగా గ్రహించగలము.

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం, చాలకాలంవరకు, కమ్యూనిస్టేతర స్వేచ్ఛాప్రపంచ రాజ్యాల ప్రభుత్వాధికారులు సాంకేతికంగా సోవియట్ సామ్రాజ్యవాదం అనునటువంటి దేమీలేదని భ్రమించారు. కాబట్టి, అంతర్జాతీయ సామ్రాజ్యవాదముతో ఎంతో సాన్నిహిత్యం పెరపేయుండుటనుబట్టి, సూక్ష్మదృష్టితో వ్యవహరించగలరని భావించబడినప్పటికీ, ఆఫ్రికా – ఆశియా మహాసభలో ... యూరోపులో కొన సాగుతున్న సోవియట్ సామ్రాజ్య వాదాన్ని బలవత్తరమైన దురాక్రమణలోద్దేశ్యంగల సోవియట్ సామ్రాజ్యమును, ఎవ్వరూ అనుకోనివిధంగా, పోలెండు హంగరీ దేశాలప్రజలు దిగ్భ్రాంతికరంగా సైర్యవిహారం చేస్తూ గడగడలాడిస్తున్నారు. స్వేచ్ఛగా లేచిన పోజ్నాన్ కల్లోల పుణ్యమాఅంటూ పోలెండులో వారు అత్యంత ప్రాముఖ్యమైన రాజకీయ విజయమును సాధించారు. ఇప్పుడు హంగరీలో సోవియట్ సామ్రాజ్యపు టాంకులను, సైన్యాలను తిరుగులేని ఎదిరిస్తున్నారు. జాతీయస్వాతంత్ర్య, సాంఘిక న్యాయ ఆశయంలో మానవుని శక్తి, త్యాగం ప్రదర్శిత మయ్యే అద్భుతాల యుగంలో మనం నివసిస్తున్నామని, యీ సంఘటనలు స్పష్టం చేస్తున్నవి!


# కామినియా హేర్ ఆయిల్

"మృదువైన పరిమళముగలిగి, దట్టమైన శిరోజముల నభివృద్ధిచేయుట నిశ్చయము" అని

కామినియా తలనూనె ఒత్తైన శిరోజములు, పొడవైన వెండ్రుకలు కాంతివంతమైన కురులు అభివృద్ధిచేసి, తలలో చుండును మాన్పును.

భరతనాట్య ప్రతిభ 'వైజయంతిమాల' చెప్పుచున్నది.




Sole Agents for Andhra State:- M/s Vijaya Agencies,
P. B. No. 109, VIJAYAWADA-1

# నెల్లూరు గుసగుసలు

విమర్శకుడు

## పోలీసు సబ్ఇన్స్పెక్టరుపైన రు. 2000 లకు డిక్రీ

## కన్నతల్లిని చంపినందుకు ఉరిశిక్ష

## రేపల్లె ఎలక్షను కమీషనరు కోర్టులో

O. P. No. 50 of 1956.

## నెల్లూరు డి॥ ముం॥ కోర్టులో

O. S. 37 of 56. E. P. 296 of 56.

## కరణంహత్య

## పార్లమెంటు సభ్యత్వం

## సంతాపము

### రేబాల పెదసుబ్బరామిరెడ్డి

## పెండ్లికట్నం రూ. 20

డా॥ జి. నరసింహంగారు రూ. 10/- లు.

* * * *

అధివక్త ఆర్. వి. గోవిందరావు రూ. 10/- లు.

నెల్లూరు వెంకట్రామానాయుడు

## కాకు సుబ్బరామిరెడ్డిగారు

## సి. వెంకయ్యనాయుడు

## ఈదర కృష్ణవేణమ్మ

## కెప్టెన్ ప్రతాప్‌సింగ్

## ఆంధ్రసభ సానుభూతి

## మిత్రా సమయము

మధురకవి శ్రీ మోచర్ల రామకృష్ణయ్యగారి సానుభూతి.



శ్రీ జక్కా వెంకట్రామరెడ్డి బి. ఎ., బి. యల్. గారికిని, సౌ॥ టంగుటూరు జానకిదేవిగారికిని 4-12-56 తేదీ నెల్లూరులో జరిగిన వివాహసందర్భమున

## వివ్వేరు రాజకీయబాధితులు

## పెండ్లిండ్ల పురాణం

చిత్రగుప్తుడు

### రేబాల-టంగుటూరి పెండ్లి

### డాక్టర్ నరసింహంగారి పుత్రిక పెండ్లి

### రేపూరువారి పెండ్లి

"తంత్రిపోర్లు కన్సల్ ధన్వల్‌గథా యిద్దరణ"

## పూడిపర్తి దుస్సర్వ్య

## కారు ప్రమాదం

## ప్రొహిబిషన్ దాడి

## రైలుక్రింద మరణం

## విశదీకరణ

## సవరణ

## విజయరాజకుమార్ ఉపన్యాసం

## బజారుదరలు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పు 1.కి | రూ 350-0-0 |
| జి. బి. 24 రూ | ,, | 355-0-0 |
| తెల్లకేసర్లు | | 285-0-0 |
| ఎర్రకేసర్లు | | 265-0-0 |
| ఈకర్లు | | 270-0-0 |
| పాతగింజ బియ్యాలు ,, | | 300-0-0 |
| రాగులు | | 330-0-0 |
| కొర్రలు | | 400-0-0 |
| తెల్లి బియ్యం 60 శేర్లకట్ట | | 44-12-0 |
| ,, చిల్లరగా శేరు 1.కి | | 0-10-0 |
| శెనగపప్పు | రూము 1.కి | 40-0-0 |
| పచ్చి శెనగలు | ,, | 22-0-0 |
| ఎండుమిర్చి | వీశ 1.కి | 3-2-0 |
| చింతపండు | ,, | 0-14-0 |
| కొత్తసరుకు | ,, | 2-1-0 |

### వెండి బంగారం

| | | |
|---|---|---|
| బంగారు పవను | రూ. | 60-8-0 |
| పరకత్తు బంగారం | ,, | 66-0-0 |
| వెండి తులం | ,, | 1-12-0 |

### నీటిమట్టం

| | |
|---|---|
| నెల్లూరు ఆనకట్టపై | 1. 7 అ. |
| నెల్లూరు చెరువు | 16. 4 ,, |
| కనిగిరి రిజర్వాయర్ | 20. 4 ,, |
| పల్లెపాడు ,, | 8. 7 ,, |

### వర్షం

11, 14 తేదీల్లో నెల్లూరులో 2 సెంట్లు వర్షం కురిసింది.

## న్యూఢిల్లీ న్యూస్

[12 వ తేదీ]

## ఈవారంలో మనదేశం

### కలకత్తా వి. ఐ. ని. ని. సభ

